Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# రాష్ట్రంలోనే గద్దె దిగే పరిస్థితి..
# ఢిల్లీలో గద్దెనెక్కుతావా

## అవినీతిపై కేసీఆర్ కుటుంబాన్ని వదిలేది లేదు: కిషన్‌రెడ్డి

- ప్రత్యేక తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదు
- కాళేశ్వరం కేసీఆర్‌కు ఎటిఎంలా మారింది
- అణగారిన వర్గాలంటే కేసీఆర్‌కు గిట్టదు
- తెలంగాణలో బిజెపి జంగ్ సైరన్ మోగించింది
- ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిపై సమాధానం చెప్పాలి
- యాదగిరిగుట్టలో బండి సంజయ్ ప్రాంభించిన బీజేపీ ప్రజా సంగ్రామ సభలో కేంద్ర మంత్రులు

కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వలేదని అడుగుతున్న కేసీఆర్

వివరాలు 2లో..





## అల్ జవహరీ టెర్రరిస్టు హతం

- అల్-జవహరీని మట్టుబెట్టడంపై తాలిబన్ల ఆగ్రహం
- కాబూల్‌లో డ్రోన్ దాడుల్లో మట్టుపెట్టిన అమెరికా
- ధృవీకరించిన తాలిబన్ ప్రభుత్వం
- ఇక పీడ విరగడ అయ్యిందన్న జో బైడెన్

2లో..



## స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు



## మంకీపాక్స్ కొత్త వైరస్ కాదు

2లో..

## ఉగ్ర లింకులపై ఎన్ఐఏ దృష్టి





## ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై హత్యాయత్నం

- అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి అరెస్ట్
- మారణాయుధాలు స్వాధీనం
- కల్లెడ సర్పంచ్ భర్తగా గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 2 (యదార్థవాది) :** ఆర్మూర్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. బంజారా హిల్స్ రోడ్డు నెంబర్ 12లోని వేమూరి ఎన్‌క్లేవ్‌లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసం వద్ద ఈ ఘటన జరిగింది. ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై హత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం కల్లెడ గ్రామ సర్పంచ్ భర్త ప్రసాద్ గౌడ్‌గా గుర్తించారు. తన భార్యను సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేయించడంతోనే నిందితుడు ప్రసాద్ గౌడ్.. ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై కక్ష పెంచుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎమ్మెల్యే ఇంటి దగ్గర ప్రసాద్ గౌడ్ అనుమానాస్పదంగా తిరగడంతో ఎమ్మెల్యే సిబ్బంది మిగతా 2లో..

## దేశానికే మణిహారంగా...
# కమాండ్ కంట్రోల్

- 600 కోట్ల వ్యయంతో భవన నిర్మాణం
- ఆధునిక టెక్నాలజీతో కమాండ్ కంట్రోల్
- ఎక్కడ ఏం జరిగినా తెలుసుకునే వీలు
- నాలుగున సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం
- సెంటర్‌ను సందర్శించిన మంత్రులు, డిజిపి తదితరులు

2లో..





## సర్వే అనంతరం ట్రిబ్యునళ్ల కొనసాగింపు

భూహక్కు సర్వేపై సీఎం జగన్ సమీక్ష

2లో..



## కేంద్రానికి సుప్రీం
# నోటీసులు

- సిబిఐ, ఇడి చీఫ్‌ల పదవీకాలం పొడిగింపుపై దాఖలైన పిటిషన్‌లు
- తదుపరి విచారణను 10 రోజులకు వాయిదా
- కాంగ్రెస్ టీఎంసీ నేతలు ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ పిటిషన్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యదార్థవాది) :** కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇడి చీఫ్‌ల పదవీ కాలాన్ని ఐదేళ్ళకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారణకు చేపట్టింది. ఈ పిటిషన్లపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తిజస్టిస్ ఎన్‌వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం తదుపరి విచారణను 10 రోజులకు వాయిదా వేసింది. సీబీఐ, ఈడీ చీఫ్‌ల పదవీ కాలాన్ని ఐదేళ్ళకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం 2021 నవంబరు 15న ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ యాక్ట్, ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌లను సవరించింది. సీబీఐ, మిగతా 2లో..

# కాంగ్రెస్ బలహీనపడింది

## కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నా: రాజగోపాల్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 2 (యదార్థవాది) :** కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్టు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. తన రాజీనామాతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరుకుంటున్నానని చెప్పారు. త్వరలో స్పీకర్‌ను కలిసి రాజీనామా లేఖ ఇస్తానని తెలిపారు. మునుగోడు ప్రజల కోసమే ఈ నిర్ణయమని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాలో చేరాలనేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, అభిమానులు, ముఖ్య నాయకుల అభిప్రాయం మేరకు త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. ప్రజలు కోరుకుంటే మునుగోడు నియోజకవర్గం నుంచి మళ్లీ పోటీ చేస్తానని వెల్లడించారు. సోనియాగాంధీ అంటే గౌరవం ఉందని, కాగ్రెస్ పార్టీని విమర్శించనని చెప్పారు. తెలంగాణలో తెరాస అరాచకపాలనను అంతం చేయాలంటే మోదీ, అమిత్ షాతోనే సాధ్యమన్నారు. "ఉప ఎన్నిక వస్తేనే అభివృద్ధి అనే మాట చెబుతున్నారు. నేను రాజీనామా చేస్తే అక్కడి ప్రజలకు లబ్ధి జరుగుతుందంటే చేద్దామనుకున్నా. కానీ, చర్చ రోజు రోజుకూ పక్కదారి పడుతోంది. గిట్టని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఎక్కవ మిగతా 2లో..

## ఆర్థిక అవసరాల కోసమే
# పార్టీ మారిన కోమటిరెడ్డి

### మునుగోడు గడ్డపై కాంగ్రెస్ సత్తా ఏంటో చూపిస్తాం: రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యదార్థవాది) :** ఈనెల 5న మునుగోడులో నిర్వహించే సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి రావాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన అనంతరం దిల్లీలో రేవంత్ మీడియాతో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు తామంతా అండగా ఉంటామని, 5న మునుగోడు గడ్డపై కాంగ్రెస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే అవకాశం మునుగోడు ప్రజలకు వచ్చిందని, ఉప ఎన్నికలో వారిచ్చే తీర్పు దుష్టశక్తులకు చెంప పెట్టు కావాలన్నారు. 'కేసీఆర్, మోదీ కలిసి దుర్మార్గమైన క్రీడ ఆడుతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్‌లోనే ఉంటారు. రాజగోపాల్‌రెడ్డి ఇకపై కాంగ్రెస్ బిడ్డ కాదు. మోదీ, అమిత్ షా మిగతా 2లో..



**బోధన్, ఆగస్టు 2 (యదార్థవాది):** బోధన్ నియోజకవర్గ తెరాస సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ, రైస్ మిల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డి తన అనుచరులతో కలసి మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాదాద్రి జిల్లా నుంచి చేపట్టిన 3 విడత ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా నిర్వహించిన ప్రారంభసభలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ చేతుల మీదుగా ఖాషాయా ఖండువ వేసుకుని కమలం గూటికి చేరడం జరిగింది. గత కొద్దిరోజుల క్రితమే బోధన్ పట్టణంలో మోహన్ రెడ్డి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి 100 మంది తన అనుచరులతో కలిసి తెరాస పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది.

## కూర రాజన్నను న్యాయవాది సమక్షంలోనే విచారించాలి

**బోధన్, ఆగస్టు 2(యదార్థవాది):** రాష్ట్ర రాజధాని హైదరాబాదు దగ్గర్లోని, కౌకూర్ గ్రామం లో జనశక్తి పార్టీ సీనియర్ నేత కూర రాజన్న ను ఆదివారం రోజు సిరిసిల్ల పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లినట్లు మానవ హక్కుల వేదిక కు సమాచారం అందిందని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు పేర్కొన్నారు. కూర రాజన్న తీవ్రమైన అనారోగ్యంతో భాధపడుతున్నాడనీ, మనిషి సహాయం లేకుండా నడవలేడని, కష్టంగా శ్వాస తీసుకునే స్థితిలో ఉన్నాడని, వారికి సంబందించిన వాళ్ళు మా సంస్థకు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ పర్యవేక్షణ లో ,న్యాయ వాది సమక్షంలో ఆయనను విచారించాలని మానవ హక్కుల వేదిక తెలంగాణ ప్రభుత్వాన్ని పత్రిక ప్రకటన ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతి, వేమన వసంత లక్ష్మి, జీవన్ కుమార్, ఉభయ రాష్ట్రాల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు.

## బూత్ స్థాయి సభ్యుల కుటుంబాలకు అండగా అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్



**ఎరగట్ల,ఆగస్టు 2(యదార్థవాది):** బాల్కొండ నియోజకవర్గం,ఎరగట్ల మండలం, తోర్తి గ్రామం బూత్ స్థాయి సభ్యులు బోలిశెట్టి లింబన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ రోజు వారి కుటుంబ సభ్యులకు అర్వింద్ ధర్మపురి "బూత్ స్థాయి సభ్యుల సంక్షేమ నిధి" నుండి కేంద్ర మంత్రివర్యులు శ్రీ గజేంద్ర సింగ్ షేఖావత్ మరియు శ్రీ బండి సంజయ్ గారి చేతుల మీదుగా ఒక లక్ష యాభై వేలు (1,50,000) చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. లింబన్న కు భార్య బోలిశెట్టి నర్సు తో పాటు కుమార్తె నవశ్రీ 23 సం. మరియు కుమారుడు వర్షిత్ 15 సం. వున్నారు.

## అనుమానాస్పద స్థితిలో రెండు మృతదేహాలు లభ్యం



**మోర్తాడ్, ఆగస్టు 2(యదార్థవాది):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం మోర్తాడు మండలం గాండ్ల పెట్ శివారులోని గోదావరి బ్రిడ్జి సమీపంలో అనుమానాస్పద స్థితిలో రెండు మృతదేహాలను పోలీసులు గుర్తించారు..సంఘటన స్థలాన్ని భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు, మోర్తాడ్ ఎస్ఐ చెట్టిక్రింది ముత్యం రాజులు పరిశీలించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఒక మహిళ బాలుడి మృతదేహాన్ని తల్లి లత, కొడుకు హర్షగా గుర్తించామని, మృతదేహాలను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వేములవాడ బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణ



**వేములవాడ, ఆగస్టు 2(యదార్థవాది)** ములుగు పట్టణం సమీపంలో సీనియర్ న్యాయవాది మల్లారెడ్డి హత్యను నిరసిస్తూ వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి అధ్వర్యంలో మంగళవారం వేములవాడ జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు అత్యవసర సమావేశమై, నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పిట్టల భూమేష్ మాట్లాడుతూ న్యాయవాది మల్లారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ, న్యాయ వాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. మల్లారెడ్డిని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గుడిసె సదానందం,సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ,నేరేళ్ల తిరుమల గౌడ్,పొత్తూరి అనిల్ కుమార్, పిట్టల మనోహర్, కిషోర్ రావు,పురుషోత్తం, రేగుల దేవేందర్ ,పెంట రాజు, కముటం అంజయ్య, నారాయణ రావు, సుజీవన, ప్రశాంత్, అభిలాస్, దివాకర్,దేవయ్య, నవీన్, మహేందర్,నరేష్, మహేష్ బాబు,సుదర్శన్, శ్రీకాంత్ ,రాజ్ కుమార్,పర్లపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



వెళ్తాం అని మహిళా అభివృద్ధి, శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ చైర్మెన్, ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. రాష్ట్ర స్థాయి రివ్యూ సమావేశం మహిళా అభివృద్ధి,శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ చైర్మెన్ అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అధ్యక్షతన మంగళవారం తెలంగాణ అసెంబ్లీ కమిటీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తెలంగాణా శిశు విహార్ లకు గొప్ప గుర్తింపు ఉందని అన్నారు. వాటిని దేశ వ్యాప్తంగా అమలుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్ వాడి కేంద్రాల నిర్వహణను నీతి అయోగ్ సైతం అభినందించింది అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీలను భర్తీ చేయాలని, నూతన భవనాల నిర్మాణం లతో పలు అంశాల పై చర్చ జరగడంతో అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న నాలుగు వేల పోస్టులను భర్తీ చేసే అంశాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకొని వెళ్తాం అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీలను భర్తీ చేయాలని, నూతన భవనాల నిర్మాణం లతో పలు అంశాల పై చర్చ జరగడంతో అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న నాలుగు వేల పోస్టులను భర్తీ చేసే అంశాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకొని వెళ్తాం అని అన్నారు. అలాగే నవంబర్ 14 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 1098 వాహనాలను ప్రారంభించునున్నట్లు తెలిపారు. వీటి ద్వారా వైకల్యం కలిగిన వారికి, వయోవృద్ధులకు, అనాధ పిల్లలకు సేవలందించనున్నట్లు అమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రనిధులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చడంలో విఫలమైన కేంద్రం



**ఆదిలాబాద్, ఆగస్టు 2 (యదార్థవాది):** దేశ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చ డంలో ఘోరంగా విఫలమయిన కేంద్ర ప్రభుత్వం ఎనిమిదేళ్ళ కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని గాంధీనగర్ నుండి రణదీవే నగర్ కు వెళ్ళే మార్గంలో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వంతెనను మంగళవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తో కలిసి ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వారు కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో భారి వర్షాల కారణంగా రాకపోకలకు అంతరాయం కలిగి స్థానిక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని అయన అన్నారు. రణదీవే నగర్, గాంధీ నగర్, ఇంద్రా నగర్, హమాలి వాడ తదితర కాలనీలకు చెందిన ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను దూరం చేసేలా కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా వంతెనను నిర్మించినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడమే కాకుండా ఆదిలాబాద్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం లో గత పాలకుల ద్వారా సాధ్యం కానీ అతిపెద్ద బ్రిడ్జ్ ఇదే కావడం విశేషం అన్నారు. అయితే నూతన బ్రిడ్జ్ కారణంగా ఆయ కాలనీ వాసులకు దూరాభారం సైతం తగ్గిన నేపథ్యంలో స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, టీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కార్యదర్శి ఆశ్రాఫ, వార్డు కౌన్సిలర్స్ మాధవి, కోవా రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్లు అశోక్ స్వామి, సంద నర్సింగ్, కొండా గణేష్, మహేందర్, పందిరి భూమన్న, శ్రీనివాస్, సంజయ్, భూమన్న, నాయకులూ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేస్కేలు జీఓ విడుదల చేయాలి : సీపీఎం



**తుర్కపల్లి, ఆగస్టు 2 (యదార్థవాది):** రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముందు వీఆర్ఏల దీక్షలకు మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కార్యాలయ ముందు తొమ్మిది రోజులుగా నిరవధిక నిరసన కొనసాగుతోంది. నిరసన కార్యక్రమంలో వంటా వార్పును నిర్వహించిన మండల స్థాయి గ్రామ సహాయకులు. నిరవధిక సమ్మెలో భాగంగా మంగళ వారం నిరసన కార్యక్రమానికి మద్దతు ప్రకటించిన జిల్లా సీపీఎం పార్టీ ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం. సీపీఎం నాయకులు మల్లేశం మాట్లాడుతూ ఎండనకా వాననకా రేయిం బవళ్లు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే వీఆర్ఏలకు టీఆర్ఎస్ ప్రభుత్వం పే స్కేలు జీఓ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన పోరాటానికి సీపీఎం పార్టీ అండగా నిలుస్తుందన్నారు. తెరాసా పార్టీ అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రం లోని వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అసెంబ్లీలో స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన పే స్కేల్ వీఆర్ఏల పదోన్నతి యాభై ఏదేళ్లు పై బడిన వారి స్థానంలో వారసులకు ఉద్యోగ అవకాశం ఉద్యోగ విరమణ సదుపాయాలు కల్పించాలన్నారు. డిమాండ్లను వేంటనే అమలుచేయలనీ కరోనా కష్టకాలంలో ప్రాణాలు కోల్పోయిన వీఆర్ఏ కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఐదు లక్షల రూపాయల పరిహారం ఆరోగ్య భీమా కార్డులు ఇచ్చి వెంటనే అమలైయ్యేలా ప్రయత్నం చేయాలన్నారు. వీఆయార్యేల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకూ సీపీఎం పార్టీ అండగా ఉంటుందన్నారు.

### భారత జాతీయ పతాక రూపకర్త, తెలుగు వ్యక్తి

# పింగళి వెంకయ్య 146వ జయంతి




**ఆర్మూర్, ఆగస్టు 2(యదార్థవాది):** భారతీయ జనతా పార్టీ ఆర్మూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయ పతాక రూపకర్త అయిన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య గారి 146వ జయంతిని పురస్కరించుకొని ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా బిజెపి ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలుగు వ్యక్తి అయిన పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపకల్పన చేయడం తెలుగుజాతికి ఎంతో గర్వకారణమని. వారు రైతు బిడ్డ అయినప్పటికీ సైన్యంలో చేరి కొన్ని సంవత్సరాలు పని చేసిన తర్వాత రైతుగా పని చేస్తూనే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ దేశ స్వాతంత్ర ఉద్యమాలలో పాల్గొనడమైందని. ఆంగ్లేయులు వారి పథకాన్ని ఎగురవేయడాన్ని చూసిన పింగళి వెంకయ్య ఆ దృశ్యాన్ని జీర్ణించుకోలేక దేశంలో స్ఫూర్తి నింపడానికి ఈ దేశానికి కూడా ఓ పతాకం ఉండాలని భావించి ముందుగా త్రివర్ణ పతాకంలో చరకాను ఉంచి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఈ విషయాన్ని మహాత్మా గాంధీజీ కి చెప్పిన తర్వాత జాతీయ పతాకంలో చరకాను తీసేసి అశోకుని ధర్మ చక్రాన్ని ఉంచి ఈ దేశానికి ఓ జాతీయ పతాకాన్ని రూపొందించడమైనదని. ఈ జాతీయ పతాకమే స్వాతంత్రోద్యమంలో స్వాతంత్రకాంక్షను రగిలించడంలో స్ఫూర్తిదాయకంగా ఉండడమే కాకుండా ఈరోజు "ఆజాదికి అమృత్ మహోత్సవంలో" భాగంగా ఈ నెల 13,14,15 తేదీలలో దేశంలో ఉన్నటువంటి ప్రతి ఇంటి పైన జాతీయ పతాకం ఎగురవేయాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు పిలుపునివ్వడాన్ని దేశ ప్రజలు దేశభక్తితో తప్పక జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని. అదేవిధంగా మన తెలుగు వ్యక్తి అయినటువంటి పింగళి వెంకయ్య గారిని స్మరించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బోట్ల విజయ్, మందుల వీరభద్రి, కౌన్సిలర్ బ్యావత్ సాయికుమార్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంతం మురళి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, దళిత మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పులి యుగంధర్, గిరిజన మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కేలోత్ పీర్ సింగ్, సైవే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్మూర్,ఆగస్టు 2 (యదార్థవాది):** ప్రజా సంగ్రామ యాత్ర మూడవ విడత లో భాగంగ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్ర యాదగిరిగుట్ట నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ నుండి బయల్దేరి న బీజేపీ నాయకులు శ్రీ కంచెట్టి గంగాధర్ మాజీ మునిసిపల్ చైర్మన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు బీజేపీ సీనియర్ నాయకులు ధ్యాగ ఉదయ్ పోల్కం వేణు గుర్రం విజయనంద్ పాన్ శ్రీనివాసు కర్ణం కృష్ణ గౌడ్ bjym నాయకులు కలిగోట ప్రశాంత్ మొసంపల్లి ఉదయ్ గౌడ్ పేదోళ్ల భరత్ సంబడి కుమార్ చేగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 450 మంది భక్తులకు ఉచిత ఆవుపాలు పంపిణీ



**ఆర్మూర్,ఆగస్టు 2 (యదార్థవాది):** గత 28 సం,, లుగా పవిత్ర నాగుల పంచమి పర్వదినం సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో తెరాస సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఖాందేష్ మాతృమూర్తి శ్రీమతి ఖాందేష్ గంగుబాయి ఆధ్వర్యంలో జిరాయత్ నగర్లో గల వారి స్వంత ఇంటివద్ద ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు 450 మంది భక్తులకు ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, ప్రముఖ మహిళా న్యాయవాది సంగీత ఖాందేష్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా మా కుటుంబ సభ్యులము పవిత్ర నాగుల పంచమి పర్వదినం సందర్భంగా ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేయడం చాలా గర్వకారణంగా వుందని, అదృష్టంగా భావిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు ఖాందేష్ సత్యం, కుటుంభ సభ్యులు ఖాందేష్ గంగు బాయ్, ఖాందేష్ నరేందర్, ఖాందేష్ సురేష్, ఖాందేష్ ఆదిత్య, ఖాందేష్ వెంకట వైభవ్, ఖాందేష్ లత తదితరులు పాల్గొన్నారు.

## బీభత్సం సృష్టించిన ఎమ్మెల్యే కారు

### వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ కారు తగలి ఇద్దరు గాయాల పాలయ్యారు





**ఖమ్మం, ఆగస్టు 2(యదార్థవాది):** వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ కారు తగలి ఇద్దరు గాయాల పాలయ్యారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మంగళవారం ఖమ్మం నుంచి కారేపల్లికి కారులో వెళ్తుండగా రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ వద్ద అతని కారు అదుపుతప్పి ముందుగా వెళ్తున్న బైకును ఢీకొట్టింది. ఈఘటనలో బైక్?పై ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామేపల్లికి చెందిన భూక్యా అంజి,కారేపల్లి మండలం బీక్యాతండాకు చెందిన గుగులోత్ పవన్ కళ్యాణ్ ఇద్దరు స్నేహితులు. వీరు ప్రతిరోజూ ఖమ్మం నగరంలోని ఓ వస్త్ర దుకాణంలో పని చేసేందుకు వస్తారు. ఈ క్రమంలో మంగళ వారం కూడా వారు బైక్ పై బయలుదేరారు. ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం మండలం మంచుకొండ శివారు పెట్రోల్ బంక్ వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన స్పీడ్ కంట్రోల్ డ్రమ్ముల వద్ద ఖమ్మం నుంచి కారేపల్లి వెళ్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్ కారు అదుపుతప్పి బలంగా బైక్ ను ఢీకొట్టింది. దీంతో వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే వారిని ఆటో ద్వారా ఖమ్మం తరలిస్తుండగా 108 వాహనం వచ్చి వారిని ఆసుపత్రికి తరలించింది. ఎమ్మెల్యే కారు ముందు భాగం దెబ్బతిన్నది.

## గెస్ట్ లెక్చరర్ల వేతనం పెంపు పై హర్షం



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 2 (యదార్థవాది):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిధి అధ్యాపకుల వేతనం పెంపుపై రాష్ట్ర గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ భూపాలపల్లి కార్యవర్గ సభ్యుడు పెద్దపల్లి తిరుపతి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 404ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండగా అందులో 16 54 గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ , విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి, ఫైనాన్స్ సెక్రటరీ రోనాల్డ్ రాస్ కి, ప్రిన్సిపల్ సెక్రెటరీ వాకాటి కరుణ, ఇంటర్ బోర్డు సెక్రటరీ సయ్యద్ ఉమర్ జలీల్ కి, గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మధుసూదన్ రెడ్డికి, సంఘం అధ్యక్షులు పాషా, కార్యదర్శి రా జ్ కుమారులకు పెద్దపల్లి తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే కాటసానిని కలిసిన మంత్రి బుగ్గన



**నంద్యాల, ఆగష్టు2 (యదార్థవాది):** నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటి వద్దకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేరుకోగానే, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కాటసాని ఓబుల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం వెంకట సుబ్బారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, నాయకులు కార్యకర్తలు కలిసి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కలిసి రాజకీయంగా పలు అంశాలపై చర్చించినట్లు వైసిపి నాయకులు తెలిపారు.

## విద్యార్థులు బూస్టర్ డోస్




**కరీంనగర్ రూరల్, ఆగష్టు 2 (యదార్థవాది):** కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలోని వివేకానంద ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం రోజున కోవిడ్-19 బూస్టర్ డోస్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. బీటెక్ మొదటి సంవత్సరం, 2వ,3వ సంవత్సరం డిప్లొమా విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది కోవిడ్-19 బూస్టర్ డోస్ వేయించుకున్నారు. ఈ డ్రైవ్ లో 150 కు పైగా కొవిషీల్డ్ మరియు కోవాగ్జిన్ డోసులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీవీ సుధాకర్ మాట్లాడుతూ కరోనా పూర్తిగా అంతరించలేదని దానిని కేవలం వాక్సినేషన్ ద్వారా మాత్రమే పూర్తిగా నివారించగలమని బూస్టర్ డోస్ అవశ్యకతను తెలియజేశారు. ఈ వాక్సినేషన్ డ్రైవ్ ద్వారా 100 శాతం వాక్సినేషన్ చేయించుకున్నా కళాశాల గా జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందనీ కళాశాల అడిషనల్ డైరెక్టర్ బీ.గోవింద్ రావు తెలిపారు. ఈ బూస్టర్ డోస్ డ్రైవ్ నిర్వహించిన హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెచినేని పవన్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ స్టాలిన్, హెచ్.డి.ఒ మాధవి, రవికిరణ్ బాబు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ సెంటర్‌ను ప్రారంభించిన చెవుల స్వప్న



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగష్టు 2 (యదార్థవాది):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు పసుమాములలో ఏర్పాటు చేసిన కరోనా వ్యాక్సినేషన్ సెంటర్ ను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై కమిషనర్ రామాంజుల రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కరోనా వ్యాక్సిన్ ప్రతిఒక్కరు తప్పకుండా తీసుకోవాలని, ప్రజలు కరోనా జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల దీక్షకు మల్ రెడ్డి మద్దతు



**అబ్దుల్లా పూర్ మెట్, ఆగష్టు 2 (యదార్థవాది):** అబ్దుల్లాపూర్ మెట్ మండల విఆర్ఏలు తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షా శిబిరాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ విఆర్ఏల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందనని ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించేవరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటిసి బింగిదాసు గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, నాయకులు విజయశేఖర్ రెడ్డి, సిహెచ్ శివశంకర్, భాస్కర్ చారి, ఎం.శ్రీధర్, ఎస్.పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ఎస్ఐని కలిసిన డిహెచ్ పిఎస్ నేతలు

**పలాస,ఆగష్టు2 (యదార్థవాది):** కాశీబుగ్గ ఎస్.ఐ. వి.సందీప్ కుమార్ ను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నేతలు మర్యాద పూర్వకంగా కలిసారు. మంగళవారం స్థానిక కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ.ను పుష్ప గుచ్చం అందించారు. డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి సారథ్యంలో జిల్లా అధ్యక్షులు పాల పోల రావు,సహాయ కార్యదర్శి వడ్డి దాలయ్య,సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు,వడ్డి. డిల్లేశ్వర రావు లు ఎస్ఐను కలిసిన వారిలో ఉన్నారు.



### మన ఊరు-మన బడిని

# పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, ఆగష్టు 2(యదార్థవాది) :** అర్బన్ మండలం మల్లెమడుగు గ్రామ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక,జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమం లో భాగంగా చేపట్టిన పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో ఎలా చదువుతున్నది, సౌకర్యాలు ఎలావున్నవి అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో మమేకమై వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. ప్రాథమిక పాఠశాలలో ప్రహరిగోడ, కిచెన్ షెడ్, రూఫ్ స్లాబ్ సరిచేయడం, చిన్న చిన్న మరమ్మతులు, ఫ్లోరింగ్, విద్యుత్, త్రాగునీటికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి, గ్రుడ్ల పరిమాణం, బరువు పరిశీలించారు. పిల్లలకు అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. టెలివిజన్ ఉపయోగంలో లేకపోవడం గమనించి, ఎందుకు వాడడం లేదని అడగగా,పనిచేయడం లేదని సమాధానం రాగా,కలెక్టర్ రిమోట్ తో టివిని పరిశీలించి, సెట్టింగులు చేసి చూపించారు. టివిని ఏ విధంగా వాడాలో చూపించారు. ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు ముందుగా ఏర్పాటుచేయాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. డైనింగ్ హాల్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పురోగతిని చూశారు. ఆగస్టు 15లోగా కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. విద్యుత్, ఫ్లోరింగ్, ప్యాచ్ వర్క్ పనులు వేగం చేయాలన్నారు. పనుల పురోగతికి సంబంధించి పురోగతిని ఫోటోలతో పాటు, చేపట్టక ముందు, పూర్తి తర్వాత ఫోటోలు పోస్ట్ చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంలో 60వ డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, డిఇ స్వరూపారాణి, ఎఇ నవ్యజ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ముంపు సమస్యల నివారణకు బాక్స్ డ్రైన్



**మల్కాజిగిరి, ఆగష్టు 2,(యదార్థవాది) :** వరద ముంపు సమస్యలు తలెత్తకుండా బాక్స్ డ్రైన్ పనులు చేపడుతున్నామని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ అన్నారు. మంగళవారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డి నగర్ కాలనీ, ప్రేమ్ విజయ్ నగర్ కాలనీలలో రూ 1కోటి 5 లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను అధికారులు, టీఆర్ఎస్ నాయకులు తో కలిసి పరిశీలించారు. అనంతరం వర్షానికి జలమయమైన లోతట్టు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సారి వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో కాలనీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. భవిష్యత్ లో ఎంతటి వర్షపాతం నమోదైన వరద నీరు కాలనీలు , బస్తీలు ముంపుకు గురికాకుండా నాణ్యత ప్రమాణాలతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే బాక్స్ డ్రైన్ ల నిర్మాణం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కాలనీల ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు బాబు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ బోనాలకు ముమ్మరంగా ఏర్పాట్లు



**గార్ల, ఆగష్టు 2 (యదార్థవాది) :** ఈ నెల 10న గార్ల పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగైన బోనాల పండుగ కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ పేర్కొన్నారు. గార్ల మండల కేంద్రం లోని స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద గ్రామ పంచాయతీ అధ్వర్యంలో మంగళవారం డొజర్,జె సి బి లతో పిచ్చి మొక్కలు,చెత్తను తొలగించి, చదును చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అ సౌకర్యాలు కలుగకుండా వీధి లైట్ల ఏర్పాటు, గుడి ఆవరణంలో పరిశుభ్రత తదితర సౌకర్యాలు గ్రామ పంచాయతీ అధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఏర్పాట్లు పరిశీలించిన వారిలో కార్యదర్శి కుమారస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతంతో సమానం

### తల్లిపాల వారోత్సవంలో కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్




**కొత్తగూడెం,ఆగష్టు 2 (యదార్థవాది) :** మంగళవారము భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ పరిధి 11వ వార్డులోని వనం దాస్ గడ్డ అండ్ చిట్టి రామవరం తండాలో అంగన్వాడి కేంద్రాల లో తల్లిపాల వారోత్సవాలులో భాగంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలే మొదటి టీకా అని జీవితాంతం బిడ్డను పలు వ్యాధుల నుంచి తల్లిపాలు రక్షిస్తాయని చెప్పారు. మనదేశంలో పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగుతున్న పసికందులు కేవలం 4శాతం మాత్రమేనని, బంగ్లాదేశ్లో 92శాతం అని గుర్తు అయన చేశారు. ప్రపంచంలో తల్లిపాలుకు ప్రత్యామ్నాయం లేదని తల్లిపాలు అత్యంత విశిష్టమైనవన్నారు. బిడ్డకు తల్లిపాలు పడితే అటు బిడ్డ, ఇటు తల్లి, అనేక వ్యాధుల నుంచి విముక్తుల వుతారని చెప్పారు, బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి నుంచి వచ్చే మురుపాలు అమృతంతో సమానమని, బిడ్డను భవిష్యత్తులో షుగర్, అధిక బరువు, ఆస్తమా, వంటి రోగాల నుంచి కాపాడుతాయి అని చెప్పారు. తల్లిపాలు బిడ్డ ఎంత ఎక్కువ కాలం తాగితే అంత బాగా తెలివితేటలు వృద్ధి చెందుతాయని వివరించారు, తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్,అంగన్వాడి సూపర్వైజర్ సీత, స్కూల్ హెచ్ఎం ఉష, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తులసి బాయ్, రజిత, హెల్పర్లు మీనా, మౌనిక ,కొమరమ్మ, తల్లి పిల్లలు,తల్లులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగికి ఆత్మీయ వీడ్కోలు



**కరీంనగర్, ఆగష్టు 2 (యదార్థవాది):** తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నగర శాఖ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఆర్.టి.సి డ్రైవర్ గర్శకుర్తి శంకర్ కు మంగళవారం నగరంలోని తారక హెటల్ లో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక, కరీంనగర్ నగర శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు,నగర ప్రధాన కార్యదర్శి నడిగొట్టు కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సన్మానం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ హాజరై గర్శకుర్తి శంకర్ కు సన్మానం చేసి, ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గర్శకుర్తి శంకర్ ఆర్.టి.సి సంస్థలో డ్రైవర్ గా గత ముప్పై సంవత్సరాలు తన పూర్తి సేవలు అందించి వారి విధి నిర్వహణలో లక్షలాది మంది ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు, ఇప్పటి వరకు ఎలాంటి రిమార్క్ లు లేకుండా వారి ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారన్నారు. ఇక పదవీ విరమణ పొందిన తరువాత వారు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు. అదేవిధంగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ గర్శకుర్తి శంకర్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గా సంఘానికి విశేషంగా సేవలు చేస్తున్నారని వారు ఇకముందు కూడ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నిర్వహించే కార్యక్రమాలలో మరింత ఉత్సవంతో పాల్గొన్ని ఈ విశ్రాంత సమయంలో సంఘానికి సేవలు అందించి సంఘం అభివృద్ధి కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన వారందరు గర్శకుర్తి శంకర్ కు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి,రాష్ట్ర నాయకులు టి.యం.యు.రాష్ట్ర అధ్యక్షుడు విలసాగరం తిరుపతి, గడ్డం హరికిషన్, ముత్యాల లక్ష్మయ్య, మల్లెంకి శ్రీనివాస్, సమ్మెట లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, జనగమ సత్యనారాయణ, కొత్వల ప్రసాద్, గర్శకుర్తి రవీందర్, అదిములం మహేష్, గర్శకుర్తి రాంప్రసాద్, కొత్వల అంజనేయులు,శ్రీరాముల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు



**చిన్న గూడూరు ఆగష్టు 2 (యదార్థవాది) :** చిన్నగూడూర్ మండలం ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మంగళవారం మండలం లో ఉన్నా గర్భిణీ స్త్రీల ను పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ ఆగష్టు 1నుండి 7వ తారీకు వరకు తల్లి పాల వారోత్సవ జరుపు కోవడం జరుగుతుందని, తల్లి పాలు బిడ్డ కు తొలి వాక్సిన్ మరియు తొలి ఆహారం అని బిడ్డా పుట్టిన గంట లోపు పట్టే పాలు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయి. బిడ్డా పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టిస్తే భవిష్యత్తు లో ఎన్నో రోగాల బారి నుంచి రక్షించవచ్చు, బిడ్డాకు తల్లి పాలు పట్టడం వల్ల తల్లి, బిడ్డలిద్దరూ ఆరోగ్యం గా ఉండడమే కాకుండా వారి మధ్య విడదియరాని అనుబంధం ఏర్పడుతుందన్నారు. మొదటి ఆరు నెలలు తప్పకుండా తల్లి పాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపెర్వైజర్ రాధ కుమారి, వెంకటేశ్వర్లు,స్టాఫ్ నర్స్ మాధవి ఏఎన్ఎం నర్సబాయి, వనిత, శ్యామల, భారతి, శ్రీవాణి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు సైదమ్మ, అనిత, కల్పనా, జ్యోతి, పుష్ప, సంధ్య, ఉపేంద్ర, కళావతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి



**కొల్చారం, ఆగష్టు 2(యదార్థవాది):** మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయిపేట గ్రామం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయా గ్రామాల్లో నీ ప్రధాన ఆలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి నాగదేవత విగ్రహాలకు పాలతో అభిషేకించారు. ఈ సందర్భంగా మహిళలు పాముల పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు పోసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

## పింగళి వెంకయ్యకు నివాళి



**చిలకలూరిపేట, ఆగష్టు 2(యదార్థవాది):** పట్టణంలోని తహశీల్దారు వారి కార్యాలయము నందు భారత జాతీయ పతాక రూపకర్త, తెలుగు జాతి కీర్తి కెరటం పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి తహశీల్దార్ జి.సుజాత పూలమాల వేసి స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ తాహసిల్దారు, మండల రెవెన్యూ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలి

### ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు



**చిలకలూరిపేట, ఆగష్టు 2 (యదార్థవాది):** ఈనెల 9వ తేదీన ప్రపంచం ఆదివాసుల దినోత్సవం రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. మంగళవారం యానార్టీ సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో మాజీ సైనికులు కేతావతు మంత్రు నాయక్ చేతుల మీద కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల పోరాట ఫలితంగా ఐక్యరాజ్యసమితి గిరిజన ప్రజల కోసం 1993 వ సంవత్సరం ఆగష్టు9 నా 7అంశాలపైన తీర్మానం చేసిందని నాయకులు పేర్కొన్నారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, చిలకలూరిపేట పట్టణ నాయకులు శివ శివశ్రీను, నియోజకవర్గ కోశాధికారి బి.రాంబాబు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మిరియాల జన్మదిన వేడుకలు



**ఇల్లందు, ఆగష్టు2 (యదార్థవాది):** తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం టిబీజికేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథ్ ఆధ్వర్యంలో ఇల్లందు టిబీజికేఎస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజిరెడ్డి యూనియన్ కు చేసిన సేవలను ఆయన కొనియాడారు. అలాగే కేక్ కట్ చేసి అందరూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరియసింగ్, మేకల శంకర్ రావు, రమేష్, రాజు, రంజిత్, అజీజ్, అశోక్, బాబురావు, సత్యనారాయణ, నగేష్, మంద రమేష్ బాబు,మధు తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY - E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.